
సీఎంఆర్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ సంబరాలు షురూ

సనత్‌నగర్: బతుకమ్మ వేడుకలను సనత్‌నగర్ నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సంప్రదాయ వస్త్రాలంకరణతో యువతులు, మహిళలు రంగురంగుల బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కాలనీ ఫెడరేషన్ సహకారంతో ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.అన్నపూర్ణలతో పాటు కమిటీ సభ్యులు ఉత్సవాలను వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యలత, లంక హైమావతి, అమరావతి, హరిత, కృష్ణకుమారి, సుజన, శ్రీదేవి, జ్యోతి, స్వప్న, వాణి, మాధవి, విజయ పాల్గొన్నారు.

సీఎంఆర్‌లో..

కంటోన్మెంట్: బతుకమ్మ ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని సీఎంఆర్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ గోపాల్ రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లి సీఎంఆర్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల తోపాటు మన సనాతన ధర్మాన్ని విద్యార్థులకు తెలిపేందుకు ప్రతీయేటా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్‌కే రెడ్డి, ప్రిన్సిపాళ్లు నాగేశ్వరి, లిజే బెనెడిక్ట్, స్టార్ ఫౌండేషన్ అధ్యక్షురాలు లతారెడ్డి పా


జెక్‌కాలనీ బతుకమ్మ వేడుకల్లో మహిళలు




ఎర్రగడ్డలోని జనప్రియ మెట్రోపోలిస్ అపార్ట్‌మెంట్‌లో..


బేగంపేట ప్రకాష్ నగర్‌లో భూలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు


విద్యుద్దీపాలతో సనత్‌నగర్ హనుమా దేవస్థానం


ప్రకాష్‌నగర్‌లోని భూదేవి ఆలయం

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

సనత్‌నగర్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. విద్యుద్దీపాలతో సుందరీకరించారు. సనత్‌నగర్ హనుమాన్‌దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. గురువారం నుంచి 12వ తేదీ వరకు అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

బేగంపేట కట్టమైసమ్మ ఆలయంలో...

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను కట్టమైసమ్మ ఆలయంలో వైభవోపేతంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ చెక్కల సుభాష్‌ముదిరాజ్ తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు రోజుకొక అలంకారంలో అమ్మవారిని ముస్తాబు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రకాష్‌నగర్ భూలక్ష్మీదేవి ఆలయంలో..

శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బేగంపేట్ ప్రకాష్‌నగర్‌లోని భూలక్ష్మీదేవి అమ్మవారి ఆలయ ధర్మకర్త విశాల్‌సుదం తెలిపారు. 3న రాత్రి 7 గంటలకు తరంగిణి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, నృత్యాంజలి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యంతో పాటు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.


అందంగా ముస్తాబైన బేగంపేట కట్టమైసమ్మ ఆలయం

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

చిలకలగూడ : కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా ప్రసిద్ధి పొందిన సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో నేటి నుంచి 47వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయంలో కొలువుదీరిన పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి వారికి పంచరాత్ర ఆగమ పద్ధతిలో ఈనెల 3 నుంచి 12 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టామని ఆలయ ఈఓ రాజేష్ కుమార్, ధర్మకర్తల మండలి అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వేణుగోపాలరావు తెలిపారు. చిలకలగూడ కట్టమైసమ్మ నల్లపోచమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్, ట్రస్టుబోర్డు చైర్మన్ గుంటి కృష్ణ తెలిపారు.

ప్రత్యేక పూజలు

అడ్డగుట్ట: అమావాస్య సందర్భంగా బుధవారం తుకారాంగేట్‌లోని పహాడీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకాలు, సింధూరం, ఆకుపూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పూజారి వెంకటరమణచార్యులు తెలిపారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ఓయూ జేఏసీ కోఆర్డినేటర్ షేక్ హనీఫ్ బుధవారం పేర్కొన్నారు. బీసీలలో యాదవ సామాజిక వర్గానికి చెందిన బీర్లయ్య ఐలయ్య ప్రభుత్వ విప్‌గా నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న నాయకుడని తెలిపారు. రెండో విడత మంత్రి వర్గ విస్తరణలో బీర్ల ఐలయ్యకు చోటు కల్పించాలని డిమాండ్ చేశారు.

పారా సెయిలింగ్‌లో శిక్షణ





రసూల్‌పురా: ఎన్‌సీసీ కేడెట్ల వార్షిక శిక్షణలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో బుధవారం 5వ తెలంగాణ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ నేతృత్వంలో పారా సెయిలింగ్ శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ గ్రూప్ హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ మాట్లాడుతూ.. పారా సెయిలింగ్ అనేది నాయకత్వం, నిర్ణయం తీసుకోవడం, భయాన్ని అధిగమించడం వంటి జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఒక వేదిక అన్నారు. కల్నల్ రాకేష్ మాట్లాడుతూ.. ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ సెంటర్ లోని ఆర్మీ అడ్వెంచర్ వింగ్ పారా సెయిలింగ్ నోడ్‌తో కలిసి ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

రసూల్‌పురా: భార్యాభర్తల కలహాల కారణంగా ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనా కార్ఖాన పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రామకృష్ణ వివరాల ప్రకారం .. మనోవికాస్‌నగర్‌లోని కేంద్ర ప్రభుత్వ సంస్థ నిపీడ్‌లో బోయిన్‌పల్లి మహాత్మానగర్‌కు చెందిన సుష్మితారెడ్డి పర్చేజ్ డిపార్ట్‌మెంట్‌లో ఒప్పంద ఉద్యోగిగా విధులు నిర్వహిస్తోంది. మంగళవారం రాత్రి 11 సమయంలో సంస్థ కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన తోటి ఉద్యోగులు పోలీసులకు సమాచారం ఇచ్చి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కొంత కాలంగా సుష్మితాడ్డికి ఆమె భర్త నడుమ తరచూ గొడవ పడేవారని పుట్టింటికి వెళ్లనివ్వకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి


గురుప్రీత్‌సింగ్ (ఫైల్)

అమీర్‌పేట: అర్ధరాత్రి పెద్ద నాన్న ఇంటికి వెళ్లిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..బల్కంపేటకు చెందిన గురుప్రీత్‌సింగ్ (26) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి మానేశాడు. మంగళవారం అర్ధరాత్రి 2.30 సమయంలో అమీర్‌పేట కుమ్మరి బస్తీలో ఉంటున్న పెద్దనాన్న కుమారుడు వరుసకు సోదరుడైన బల్బీర్ సింగ్ వద్దకు వెళ్లాడు. మూడో అంతస్తుకు వెళ్లి తలుపు తట్టి పిలిచినా బయటకు రాకపోవడంతో మిద్దెపైకి వెళ్లే ప్రయత్నంలో మెట్లపై పడిపోయాడు. అతడి వద్దనున్న కంజర్ (కత్తి) కడుపులో కుచ్చుకోవడంతో తీవ్ర రక్తస్రావం అయింది. బయట శబ్దం రావడంతో బల్బీర్, అతని కుటుంబ సభ్యులు వచ్చి చూడగా అప్పటికే గురుప్రీత్‌సింగ్ రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించి వెంటనే ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.పదునైన కత్తి కుచ్చుకోవడంతో స్ట్రోక్ వచ్చినట్లు తెలిపారు. తండ్రి భగత్‌సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

వీసీగా మాదిగ ప్రొఫెసర్‌ను నియమించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూకు వీసీగా మాదిగ ప్రొఫెసర్‌ను నియమించాలని ఎంఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కొమ్ముశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఆర్ట్స్ కాలేజీ ఎదుట మాట్లాడుతూ.. 107 సంవత్సరాల చరిత్ర గల ఓయూకు ఇంత వరకు మాదిగ ప్రొఫెసర్‌ను వీసీగా నియమించలేదన్నారు. విద్యాశాఖ పదవుల్లో మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, క్రాంతి, ప్రణయ్, వెంకన్న, గణేష్, మహేష్ పాల్గొన్నారు.

ముగిసిన 'స్వచ్ఛతా హీ సేవ'



కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులతో బోర్డు అధికారులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మధుకర్ నాయక్

కంటోన్మెంట్: మహాత్మా గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కంటోన్మెంట్ పరిధిలో పక్షం రోజుల పాటు నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం ముగింపు వేడుకలు బుధవారం ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించిన గాంధీజీ స్ఫూర్తితోనే కేంద్రం స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయవంశీ, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, శానిటరీ సూపరింటెండెంట్ మహేందర్, బోర్డు అధికారులు ఫణికుమార్, ఉమాశంకర్, రాజ్‌కుమార్, రమణ పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు దూరం

బతుకమ్మ వేడుకల్లో అసౌకర్యం కలగవద్దు
- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: ఈ ఏడాది తన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రకటించారు. బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని కార్యాలయం వద్ద నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సోదరుడు తలసాని శంకర్‌యాదవ్‌ను కోల్పోయిన దుఃఖంలో తన కుటుంబం ఉన్నదని ఈ నెల 6న పార్టీ శ్రేణులు కూడా ఎలాంటి వేడుకలను నిర్వహించ వద్దన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతీకగా నిలిచే పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా నవరాత్రుల సందర్భంగా వివిధ ఆలయాల్లో నిర్వహించే పూజలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, మహేశ్వరిశ్రీహరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, అరుణగౌడ్, నాయకులు శ్రీహరి, కొలను బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హన్మంతరావు, హరికృష్ణ, వెంకటేషన్‌రాజు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములవ్వాలి

చిలకలగూడ : పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల కావాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ పేర్కొన్నారు. సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సురేష్ థియేటర్ వద్ద స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈఈ వెంకటేష్, రాంకీ ఫౌండేషన్ ఇన్‌చార్జి దశరథ్ పాల్గొన్నారు.

బౌద్ధనగర్ డివిజన్‌లో..

బౌద్ధనగర్: గాంధీ జయంతిని పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్‌లో శానిటేషన్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ కంది శైలజ శానిటేషన్ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. చెత్త రహిత నగరంగా ఉండాలంటే అందులో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. డీఈఈ వెంకటేష్, రాంకీ దశరథ్, జవాన్ రాజు పాల్గొన్నారు.

బాపూజీకి ఘన నివాళి

మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. -సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం


సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్


గాంధీకి నివాళి అర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


సనత్‌నగర్ శివాజీనగర్‌లో..


గాంధీజీకి నివాళులు అర్పిస్తున్న వెల్లాల రామ్మోహన్


గాంధీ జయంతి వేడుకల్లో కోట నీలిమ, విశాల్ సూదం


గాంధీజికి నివాళి అర్పిస్తున్న మర్రి పురురవరెడ్డి


నివాళులర్పిస్తున్న మేకల సారంగపాణి


పారిశుద్ధ్య కార్మికులకు సర్టిఫికెట్లు అందిస్తున్న కిషన్‌రెడ్డి, తలసాని


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్


జయంతి వేడుకల్లో పాల్గొన్న సూపరింటెండెంట్ రాజకుమారి, ఆర్ఎంఓ-1 శేషాద్రి


గాంధీనగర్‌లో .. నివేదిత సాయన్న


గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న రామకృష్ణ


మహాత్మాగాంధీ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కార్పొరేటర్ సామల హేమ


గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు


రోడ్లు ఊడుస్తున్న కిషన్‌రెడ్డి


బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ..


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ


విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఓయూలో గాంధీ, శాస్త్రీ చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు


వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు


నివాళులర్పిస్తున్న విద్యార్థులు


నివాళులు అర్పిస్తున్న హైకోర్టు జడ్జి అమర్‌నాథ్‌గౌడ్


శాంతినగర్‌లో .. ఆర్యవైశ్య సంఘం నేతలు


నివాళి అర్పిస్తున్న కోట నీలిమ


నివాళులర్పిస్తున్న వల్లారపు శ్రీనివాస్